రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 25 | శుక్రవారం 14 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 25 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 FRIDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో.. అనుకున్న పనులు అనుకున్న సమయానికి జరగాల్సిందే

**అమరావతి,:** సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో లక్ష్యాల మేర పనులు జరగాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి తీరని ద్రోహం చేసిందని...వాటిని సరిదిద్ది, రైతులకు సాగునీరు అందించాలంటే....లక్ష్యాలను చేరుకునేలా వేగంగా పనులు జరగాలన్నారు. ముఖ్యంగా పోలవరం వంటి భారీ ప్రాజెక్టుల్లో ఈ రోజుకు ఎంత పని జరగాలి, ఈ నెలకు ఎంతపని జరగాలనేది లక్ష్యంగా పెట్టుకుని ఆ మేరకు పనులు పూర్తి అయ్యాయా లేదా అనేది సమీక్షించుకోవాలని సీఎం అన్నారు. నిర్దేసించుకున్న లక్ష్యాల మేర పనులు జరగకపోతే....ఇటు అధికారులు, అటు కాంట్రాక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎం అన్నారు. అనుమతులు ఉండి, నిధుల సమస్యలేని ప్రాజెక్టుల్లో జాప్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులపై సిఎం సమీక్ష చేశారు. ముందుగా పోలవరం పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తం 1379 మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాల్సి ఉందని....గత నెల ప్రారంభమైన డయాఫ్రం వాల్ పనుల్లో ఇప్పటి వరకు 35 మీటర్లు పూర్తి అయ్యిందని...ఇంకా 1344 మీటర్లు పూర్తి చెయ్యాల్సి ఉందని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ కనెక్టివిటీ పనుల్లో కొంత జాప్యం జరిగిందని అధికారులు చెప్పగా....పనులు వేగవంతం చేయాలని...వచ్చే సమీక్ష నాటికి ప్రోగ్రెస్ కనిపించాలని సిఎం తెలిపారు. పోలవరం కాలువల సామర్థ్యం విషయంలో మొదట ఎంత సామర్థ్యంతో(17500 క్యూసెక్కులు) అయితే డిజైన్ చేశారో..అంత సామర్థ్యం మేర నిర్మాణం చేపట్టాలని సిఎం సూచించారు. అనుమతులు, నిధులు ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలని సిఎం సూచించారు. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తి అవ్వాలనే లక్ష్యంతో పనులు చేయాలని ఆదేశించారు. ఏ కారణాల చేత అయినా 2027 జూన్ నాటికి ఆ పనులు పూర్తి కాకపోతే.... 2027 డిసెంబర్‌కు ఖచ్చితంగా పనులు పూర్తి చెయ్యాలని సిఎం తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి నీళ్లు విశాఖకు తీసుకువెళ్లే సమయానికి....ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కూడా అందుబాటులోకి రావాలని...తద్వారా గోదావరి నీటి ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మళ్లించే అవకాశం లభిస్తుంద నిసిఎం అన్నారు. చింతలపూడి లిఫ్ట్ పనులకు సంబంధించి కోర్టుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించి పనులు గాడిన పెట్టాలని సిఎం సూచించారు.



2వ పేజీలో

## తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మంత్రి ఆళ్ల నాని



అమరావతి: మాజీ మంత్రి ఆళ్ల నాని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లికి వెళ్లిన ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.చంద్రబాబు నాయుడు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సుజయ్ కృష్ణ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్



**తంజావూరు,:**ఆది ప్రణవనాదం ఓం కార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై. అక్కడ కొలువైన శ్రీ స్వామినాథ స్వామి వారిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకు న్నారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామి మలైని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్... సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. పంచ హారతులతో హారతి ఇచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు. స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

**శ్రీ సుందరేశ్వరన్, మీనాక్షి అమ్మన్ దర్శనం:** శ్రీ స్వామినాథస్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు శ్రీ సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పవన్ కళ్యాణ్ కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

## కేసు నుంచి తప్పించుకునేందుకు.. వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడు: కొల్లు రవీంద్ర



అమరావతి: గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు నుంచి తప్పించుకునేందుకు వైసీపీ నేత వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు పేట్రేగిపోయారని మండిపడ్డారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు అంటున్నారని... కక్షపూరితంగా రాజకీయాలు చేయాలనుకుంటే అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ లోపల

2వ పేజీలో

## జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి నారా లోకేశ్

అమరావతి: జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎటువంటి దగ్గర దారులు ఉండవని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. జేఈఈ (మెయిన్స్)- 2025లో నూటికి నూరు శాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావు, మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానని ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లిపాత్ర ఏంటో తనకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేశ్ సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మనోజ్ఞ తండ్రితో కరికులం ప్రక్షాళనపై చర్చించారు. ఇండస్ట్రీకి అవసరమైన కరికులం ఉండాలనేది తన ఆలోచన, జాబ్ రెడీ యూత్ ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను ప్రోత్సహించాలనేది తన ధ్యేయమని అన్నారు. కేజీ టు పీజీ విద్యలో చేస్తున్న మార్పుల గురించి వివరించారు. నాలుగేళ్ల ఇంజనీరింగ్ చదివి సాధించలేని ఉద్యోగం... నాలుగు నెలలు అమీర్ పేట లో కోర్స్ చేసి ఎలా సాధిస్తున్నారనేది నా ప్రశ్న. విద్యార్థి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా తయారు కావాలన్నది తన ఆకాంక్షగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.



## పవన్‌పై శైలజానాథ్ కీలక వ్యాఖ్యలు



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఇటీవల వైసీపీలో చేరిన సీనియర్ నేత సాకే శైలజా నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్ ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లోని పలు క్షేత్రాల సందర్శన చేస్తున్నారు. తన కుమారుడు అకీరాతో కలిసి కేరళ, తమిళనాడులోని ప్రముఖ అలయాలను సందర్శిస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పవన్‌పై శైలజానాథ్ విమర్శలు చేశారు. యాత్రల పేరుతో డిప్యూటీ సీఎం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నా రు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకం, శాంతి భద్రతలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బాధ్యత తీసుకోవాలన్నారు. శైలజానాథ్ బుధవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలో శాంతి భద్రతల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని ఆయన వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులపై పవన్ కల్యాణ్ సీరియస్ కామెంట్స్ చేసిన తర్వాతనే పోలీస్ శాఖ తీవ్రంగా స్పందించింది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేశారు. ఇప్పుడు శైలజానాథ్ శాంతి భద్రతలపై మాట్లా డుతూ పవన్ కల్యాణ్ బాధ్యతలు తీసుకోవాలని వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అయింది. ఇది ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది.

## అలా చేసి చికెన్, గుడ్లు తినొచ్చు..
## భయపడాల్సిన పనిలేదు: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: ఏపీలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో దీని తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వైరస్ కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50లక్షలకు పైగా కోళ్లు మృతిచెందినట్లు సమాచారం. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం, అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ఏపీలో చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. అటు కస్టమర్లు రాకపోవడంతో చికెన్ సెంటర్లు బోసి పోతున్నాయి. ఈ క్రమంలో తాజాగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బర్డ్ ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించారు. ఉడికించిన చికెన్, గుడ్లు తింటే ప్రమాదం ఏమీలేదని ఆయన స్పష్టం చేశారు. బర్డ్ ఫ్లూపై సోషల్ మీడియా, కొన్ని పత్రికలు భయాందోళనలు సృష్టిస్తున్నాయని, అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రం, శాస్త్రవేత్తలతో చర్చించామని చెప్పిన మంత్రి.. కోళ్లకు వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటర్ వరకే ఇది పరిమితం అవుతుందని చెప్పినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## ఏపీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మురిగిపోయిన..
## రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులు

**పీఎంఏవై గ్రామీణ్ క్రింద గత ప్రభుత్వం 1,39,243 లబ్ధిదారులను తొలగించిందన్న మంత్రి కొలుసు**
**గృహ నిర్మాణ నిధులు రూ.3,598 కోట్లను మళ్లించారని వెల్లడి**
**అర్హులు అందరికీ గృహాల మంజూరుకు చర్యలు**



అమరావతి: గత ప్రభుత్వ హయాంలో సకాలంలో ఇళ్లను పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయని ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గృహ నిర్మాణ నిధులు దాదాపు రూ.3,598 కోట్లను మళ్లించి నిరుపేదలకు ఎంతగానో అన్యాయం చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆయన తప్పు పట్టారు. నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించడంలో పూర్తి స్థాయిలో

2వ పేజీలో

## తణుకు మండలం వేల్పూరు జి.కృష్ణ నందం..

# పౌల్ట్రీస్‌ను స్వయంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కోళ్ళ షెడ్యూల్లోకి స్వయంగా వెళ్లి పరిశీలించిన జిల్లా కలెక్టర్..**
**వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత ప్రక్రియపై ఆరా చేసిన జిల్లా కలెక్టర్..**
**పూడ్చివేత ప్రక్రియకు 22 ఆర్ ఆర్ టీములలో పదిమంది పశువైద్యులు, టెక్నీషియన్స్, ఇతర సిబ్బంది నియామకం..**
**శాస్త్రీయ పద్ధతిలో అత్యంత జాగ్రత్తగా పూడ్చివేత ప్రక్రియ నిర్వహించాలని ఆదేశాలు..**
**ప్రజలు ఏటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు..**
**10 కిలోమీటర్లు పరిధిలోపు కోడి మాంసం, గుడ్లు అమ్మకాలు నిషేధం**
**ఇతర ప్రాంతాల్లో బాగా ఉడికించిన కోడి మాంసం గుడ్లు నిరభ్యంతరంగా వినియోగించుకోవచ్చు**




తణుకు: రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 13:కోళ్ల వైరస్ సోకిన ప్రాంతాల మినహా ఇతర ప్రదేశాల్లో నిరభ్యంతరంగా బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్లను వినియోగించవచ్చని, వైరస్ కోళ్ల పూడ్చివేత ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో జి.కృష్ణ నందం పౌల్ట్రీస్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోళ్ల షెడ్స్ లో ఆర్.ఆర్.టి బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోళ్ల పూడ్చివేత పనులకు ఆరా తీశారు. ఎలా పూడ్చి పెడుతున్నారు, మీకు యాంటీవైరల్ డ్రగ్స్ ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేల్పూరు జి కృష్ణ నందం పౌల్ట్రీస్ లో వున్న ఐదు షెడ్లు లో వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత పక్రియ ఆర్ ఆర్ టి బృందాల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదిను కొనసాగు చున్నాయన్నారు. ఈ ప్రక్రియ నిర్వహణకు పశు వైద్యులతో కూడిన 22 రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైరస్ సోకిన కోళ్లను చంపి తవ్విన గుంటలో ఒక లేయర్ కోళ్లు ఒక లేయర్ లైమ్ ఇలా లేయర్ బై లేయర్ వేస్తూ పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సోడియం క్లోరైడ్, పొటాషియం పర్మాంగనేట్ వేసి కోళ్లు పూడ్చివేత చేపట్టడం జరిగిం దన్నారు. పౌల్ట్రీ లో సుమారు 20 వేల కోళ్లు వరకు ఉన్నా యన్నారు. కోళ్లు పూడ్చివేత ప్రక్రియ అనంతరం షెడ్లలో వున్న కోడి ఈకలను ఫైర్ గన్స్ ద్వారా క్లీన్ చేయడం జరుగుతుందని, అనంతరం షెడ్లను పూర్తిస్థాయి లో డిస్ఇన్ఫెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఆర్ టీం లకు యాంటీ వైరల్ డ్రగ్స్ ని కూడా అందజే యడం జరిగిందని, అలాగే సమీప పట్టణ,, గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చేందుకు డి ఎం అండ్ హెచ్ ఒ నుఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. కోడి మాంసం, గుడ్లు అసలు తినకూడదని చెప్తున్నారని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్రం, శాస్త్రవేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించడం జరిగిందని, కోళ్లకు వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కి.మీ మినహా మీగతా ప్రాంతాల్లో బాగా ఉడికించిన కోడి మాంసం, గ్రుడ్లను నిరభ్యంతరంగా వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే మనుషులకు వైరస్ సోకిందన్న వార్తల్లో నిజం లేదని, ఇటువంటి లక్షణాలు ఎక్కడ నమోదు కాలేదని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలను చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, జిల్లా ఇన్చార్జి వైద్యాఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానూనాయక్, తహశీల్దారు డి.వి.యస్.యస్. అశోక్ వర్మ, యంపిడివో ఆర్.లోహిత్ జయ సాగర్, వివిధ మండలాలు పశు సంవర్ధక శాఖ అధికారులు, వైద్య నిపుణులు, టెక్నికల్ బృందం, వైద్య సిబ్బంది, తదితరులు వున్నారు.



# ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో.. అనుకున్న పనులు అనుకున్న సమయానికి జరగాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)
వెలిగొండ విషయంలో జరుగుతున్న జాప్యంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నా చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని....ఆ ప్రాంత అవసరాలు గుర్తించి 2014-19 మధ్యలో అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులు ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం డ్రామాలు చేసి పూర్తికాని ప్రాజెక్టున ప్రారంభోత్సవాలు చేసింది..దీని వల్ల ఆ ప్రాంత వాసులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. 25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు నేటికీ పూర్తికాకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించిన సిఎం...ఈ ప్రాజెక్టుపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలను కూడా ప్రజలకు వివరించి...మనం ఎలా న్యాయం చెయ్యబోతున్నామో కూడా చెప్పాలని అన్నారు. అధికారులు ఈ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తాను కూడా ఈ ప్రాజెక్టును సందర్శించి త్వరితగతిని ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపడతానని సిఎం అధికారులకు సూచించారు.

**పోలవరం-బనకచర్ల కార్పొరేషన్:** రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలని సిఎం అన్నారు. పోలవరం - బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. దీనిపై కసరత్తు చేయాలని ఆదేశించారు. నిధుల సమీకరణకు కేంద్రంతో చర్చిస్తున్నామని...దీనిపై పలు ఆలోచనలు ఉన్నట్లు సిఎం తెలిపారు. ఇకపోతే పంట కాలువల ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ ను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే అంశాన్ని సిఎం ప్రస్తావించారు. ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద ఉన్న వెయ్యికిపైగా చిన్న లిఫ్టులను మళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్షలో చర్చించారు.

**భూగర్భ జలాల పెంపు నా కల:** భూగర్భ జలాల పెంపు అంశంపై తాను మొదటి నుంచి ప్రయత్నం చేస్తున్నానని సిఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం భూగర్భ జలాల పెంపునకు అనేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూమిలో 3 నుంచి 9 మీటర్లలోపు భూగర్భ జాలాల లభ్యత ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వాయర్లలో నీటిని సమృద్ధిగా ఉంచి బెస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేయడంతో పాటు....భూమిలో నీటి లభ్యత పెంపు కోసం కూడా అన్ని శాఖలు కలిసి పని చేయాలని సిఎం అన్నారు. భూగర్భ జలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక కోసం పంచాయతీ రాజ్, ఫారెస్టు, ఇరిగేషన్, వ్యవసాయ, మునిసిపల్ శాఖ మంత్రులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రౌండ్ వాటర్ పెంపు, పచ్చదనం పెంపుపై కమిటీ కసరత్తు చేసి సూచనలు చేస్తుందని అన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు...ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన గుంటూరు జేసి

రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతులకు వారి విలువైన భూముల విషయమై చేపట్టిన రీ సర్వేకార్యక్రమంలో భాగంగా హైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ గురువారం తనిఖీ నిర్వహించి సుమారు 50 మంది రైతులతో మాట్లాడారు. మండల పరిధిలోని పాండ్రపాడు గ్రామంలో సోమవారం నుండి నిర్వహిస్తున్న ఈ భూముల రీ సర్వే ఎలా నిర్వహిస్తున్నారు, రైతులతో మాట్లాడారు భార్గవ్ తేజ్, ఈ సందర్భంగా మండల కేంద్రం, గ్రామాల్లో నిర్వహించిన స్పందన, తెన్నులను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. గురువారం జరిగిన భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా నాలుగు బ్లాకులుగా విభజింపబడి, గ్రామ సరిహద్దులు మరియు బ్లాకుల సరిహద్దులు నిర్ణయించడం పై జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేద్ పరిశీలించారు మరియు గ్రామ, మండల సర్వేయర్లకు పలు సూచనలను సలహాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు మండల తహసీల్దార్ బి వెంకటస్వామి, మండల సర్వేయర్ నాగరాజు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు


గ్రామ రెవెన్యూ సదస్సులలో అధికారుల తీరు

# నోరు అదుపులో పెట్టుకోండి మాజీ సర్పంచ్ కోసు అచ్చిబాబు




**దేవీపట్నం :** మంచి పనులు చేయించే. మన %మీూ% శిరీష దేవి కి విజయ భాస్కర్ గారికి కొందరు వైసీపీ నాయకులు నోటి కొచ్చినట్లు మాట్లాడుతుంటే ఇకనుంచి ఊరుకొని ఉండలేము అని పాముగండి మాజీ సర్పంచ్ కోసు లచ్చన్న దొర (అచ్చి బాబు) అన్నారు.మీ వైసీపీ లో నోటికొచ్చినట్టు మాట్లాడారు వైసీపీ ప్రభుత్వం చిత్తు చిత్తులుగా ఓడిపోయిన ఇంకా వైసీపీ ప్రభుత్వమే ఉన్నాడనుకుంటున్నారు ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని లేని పక్షాన చట్టపరమైన చర్యలు మా ప్రభుత్వం తీసుకుంటుందని పాముగండి మాజీ సర్పంచ్ కోసు అచ్చిబాబు అన్నారు.

# కుప్పంలో రోడ్ల నిర్మాణానికి కసరత్తు



రాయల్ జర్నలిజం ( కుప్పం )ఫిబ్రవరి 13 : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నూతన రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన సర్వే నిర్వహించారు. సర్వే పూర్తి చేసి అంచనాలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్నన్, కృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడు: కొల్లు రవీంద్ర

(మొదటి పేజీ తరువాయి)
వేయించేవాళ్లమని రవీంద్ర అన్నారు. ఒక నాయకుడు క్యాసినో పెట్టి, నోరుంది కదా అని బూతులు తిట్టాడని... మరో నాయకుడు కట్టుకున్న భార్యనే బియ్యం స్కామ్ లో ఇరికించాడని... ఇంకో నాయకుడు టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాడని... ఇలాంటి చర్యలను ఉపేక్షించాలా? అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ... ఫిర్యాదు చేసిన వ్యక్తినే కిడ్నాప్ చేసి తప్పుడు సాక్ష్యాలు చెప్పించారని మండిపడ్డారు. వంశీ వందల కోట్ల దోపిడీకి పాల్పడ్డాడని అన్నారు. అరెస్ట్ సమయంలో వంశీ ఎవరితో ఫోన్ లో మాట్లాడారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వంశీ పాపాల పుట్ట బద్దలైందని అన్నారు.

# రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులు

(మొదటి పేజీ తరువాయి)
విఫలమైన గత ప్రభుత్వం తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు గృహ నిర్మాణాలపై కేంద్రం రూ.20,726 కోట్లు రాష్ట్రానికి కేటాయిస్తే, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవడమే కాకుండా ఇళ్లను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 2018 లో ఆవాస్ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి పీఎం గ్రామీణ్ - 1.0 క్రింద 3,18,987 మంది లబ్దిదారులను గుర్తించి కేంద్ర వెబ్ సెట్ లో ఫీడ్ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని అంతా వక్రీకరిస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రవర్తించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు.

**అర్హులు అందరికీ శాశ్వత గృహ వసతి**

వచ్చే ఐదేళ్లలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహ వసతి కల్పించాలనే దృఢనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందని చెప్పారు. పీఎం గ్రామీణ్- 1.0 పథకం వాస్తవానికి ఈ ఆర్థిక సంవత్సరాంతానికి పూర్తి కావాల్సి ఉందని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ఆ పథకాన్ని 2025 డిశంబరు వరకూ పొడిగించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం 1.15 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.35 లక్షల గృహాల్లో 1.50 లక్షల గృహాలను ఈ జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా పీఎం గ్రామీణ్ - 2.0 పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం క్రింద లబ్దిదారులను గుర్తించే సర్వే ఇప్పటికే మొదలైందని, ఇప్పటి వరకూ 11,600 లబ్దిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద కేంద్రం నుండి దాదాపు 5 లక్షల గృహాలను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ పథకం క్రింద 50 వేల గృహాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ మార్చి నెలాఖరు నాటికి మరో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో లబ్దిదారులు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

# హ్యాకథాన్ కాంపిటీషన్స్ విద్యార్థి ప్రగతికి మార్గదర్శి

భీమవరం ఫిబ్రవరి 13 : సాంకేతిక విద్యాసంస్థల్లో హ్యాక్ థాన్ పోటీలలో లపాల్గొనటం విద్యార్థి భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. కళాశాల ఐటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న డెవాప్స్ వర్క్ షాప్ ముగింపు సందర్భంగా గురువారం ఉదయం 24 గంటల హేకథాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి రవికిరణ్ వర్మ అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో బ్రెయినో విజన్ ఎంటర్ప్రెన్యూర్ వి సాయి పవన్ మాట్లాడుతూ విద్యార్థులు వినూత్న ఆలోచనలు వారి భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించేందుకు ఉపయోగపడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా సుమారు 50 మంది రాష్ట్రంలో వివిధ కళాశాలల నుండి వచ్చి ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ హేమలత, డాక్టర్ కే కిషోర్ రాజు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంలో పాల్గొనడం నా జన్మ సుకృతం



బాపట్ల,ఫిబ్రవరి 13 ( రాయల్ జర్నలిజం ) బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం చింతాయ పాలెం పంచాయతీ తూర్పు పాలెంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల 31 వ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు, పుష్పఆర్చనలు చేసి, నైవేద్యాలు సమర్పించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ తిరునాళ్ల మహోత్సవం లో చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.. తిరునాళ్ల మహోత్సవానికి.. జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు.విచ్చేసి స్వామి అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి బాపట్ల అఖండ పౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ 6 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని గాదె వెంకటేశ్వరరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం లో పాల్గొనడం నా జన్మ ధన్యమైందని,అన్నారు. సేవా సంస్థను స్థాపించి ఆపదలో ఉన్న వారికి నేనున్నానని భరోసా కల్పిస్తూ ఎందరికో ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ, నియోజకవర్గ దేవాలయాలలో జరిగే అన్న సంతర్పణ కు సహకరిస్తున్న అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ను అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అభినందించారు.. ఆలయం వద్ద 4 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమం ను జనసేన నాయకులు తులసి కుమారి, మాధురి, గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, ఏనుగు వెంకయ్య, తన్నీరు కృష్ణమూర్తి, తోట శివరామ కృష్ణమూర్తి, రౌతు సుబ్బారావు, పెదమల్లు ఉదయ చంద్ర రావు తదితరులు పర్యవేక్షించారు.



# నిరుద్యోగ యువతకు బాసటగా కూటమి ప్రభుత్వం

- సిడాప్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి
- క్యూ.ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు,ఫిబ్రవరి 13 రాయల్ జర్నలిజం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తోందన్నారు. దేశంలోని అతి పెద్ద నైపుణ్య శిక్షణ సంస్థగా పేరొందిన "సీడాప్" అనే సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఉపాధి, మార్కెట్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రతి పేద గ్రామీణ కుటుంబానికి వ్యవస్థీకృత రం గంలో ఉపాధి అవకాశాన్ని కల్పించాలన్నదే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్ప మ న్నారు. ఈ నేపథ్యంలోనే సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్( సీడాప్) సంస్థలో 18 నుంచి 35 ఏండ్ల వయ సు కలిగిన నిరుద్యోగ యువత ఉపాధి కోసం క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపాధి పొందేందుకు అవ కాశం కల్పించారని ఆయన పేర్కొ న్నారు. ఈ సదా అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు సూచించారు.

# పరిశ్రమల స్థాపన కొరకు ఔత్సాహికుల ను మరింత ప్రోత్సహించాలి

## బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్




బాపట్ల,ఫిబ్రవరి 13 రాయల్ జర్నలిజం :పరిశ్రమల స్థాపన కొరకు ఔత్సాహికులను మరింత ప్రోత్సహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పరిశ్రమల ప్రోత్సాహక, అభివృద్ధిపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ లో గురువారం నిర్వహించారు. బాపట్ల జిల్లాలోని వివిధ పరిశ్రమల నుంచి ఉత్పత్తి అవుతున్న వస్తువులను ఇతర ప్రాంతాలకు ఎగుమతి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఉద్యాన పంటలను, సేంద్రియ పద్ధతిలో ఉత్పత్తి చేస్తున్న తృణధాన్యాలు, పప్పుధాన్యాలు ఎగుమతి చేయడా నికి చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఉత్పత్తిదా రులకు ఎంతో ప్రోత్సాహం ఉంటుందని, ఉత్పత్తు లు పెరుగుతాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకు నేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. బాపట్ల జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అధికారులు కృషి చేయాలన్నారు. పీఎంఈజిపి పథకం కింద జిల్లాలో 189 దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో 90 యూనిట్ల స్థాపనకు రూ.2.81కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 36,300 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో 4,771 దరఖాస్తులను జిల్లా స్థాయి నుంచి అధికారికంగా ఆమోదిస్తూ ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఆయా పథకాల ద్వారా లబ్ధి పొంది యూనిట్లు స్థాపించిన వారికి రాయితీ నిధులు విడుదలకు ఆమోద ముద్ర వేశారు. 400 యూనిట్లకు రూ.9.13 కోట్ల రాయితీ సొమ్ము విడుదల చేయాలని ఆమోదిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు ప్రకటించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే ప్రక్రియ 68.87% జరగడంపై ఆరా తీశారు. ఈ పరిశ్రమలు జిల్లాలో 56 వేల 641 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్రస్తుతం 36వేల 744 పరిశ్రమల విద్యుత్ కనెక్షన్లను గుర్తించి జియో ట్యాగ్ చేశామన్నారు. మిగిలినవి త్వరలో పూర్తి చేయాలన్నారు. సర్వే త్వరగా పూర్తి చేయడానికి సచివాలయాలలోని ఎనర్జీ అసిస్టెంట్ల సేవలను తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు పరిశ్రమల పార్క్ ఏర్పాటు కొరకు 75 ఎకరాల భూమిని గుర్తించే ప్రక్రియ చేపడతామన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం బి శ్రీనివాసరావు, కమిటీ లోని వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాల లో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి




బాపట్ల,ఫిబ్రవరి 13 ( రాయల్ జర్నలిజం ఇంటి పరిసరాల లో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి.అన్నారు. గురువారం బాపట్ల పురపాలక సంఘం పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా మంగళవారం 31 వ వార్డు నందు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను మున్సిపల్ కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వార్డు నందు గల అంతర్గత రోడ్ల ను శుభ్రపరిచి, డ్రైనేజీ లో గల పూడికతీత పనులను చేశారు. దోమల నివారణకు డే ఫాగింగ్ వార్డు మొత్తం నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ దోమకాటు వల్ల కలిగే వ్యాధుల పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దోమతెరలు వాడి దోమ కాటు నుంచి రక్షణ పొందాలని,ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన గృహ సముదాయాల చుట్టూ ఉన్న ఉపయోగం లో లేని వస్తువుల లో నిలిచి ఉన్న నీరు, టైర్లలో,తొట్టెలలో, కుండీలలో ఉన్న నీటిని గృహ యజమానులు గుర్తించి తొలగించడం ద్వారా దోమ లార్వా వృద్ధి చెందకుండా నిర్మూలించవచ్చని, తద్వారా మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలు రాకుండా కాపాడుకోగలమని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీమతి.సి.హెచ్. కరుణ,సచివాలయం శానిటరీ సెక్రటరీ లు, ఫణి కుమార్, శానిటేషన్ మేస్త్రి అమల, పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా 29వ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు



బాపట్ల, ఫిబ్రవరి 13 రాయల్ జర్నలిజం బాపట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల షిరిడి సాయిబాబా దేవాలయంలో బాబా వారి విగ్రహం ప్రతిష్ట జరిపి 29 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం బాపట్ల వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అఖండ దీప స్థాపన కంచర్ల పల్లి రామాంజనేయులు రాజ్యలక్ష్మి దంపతులచే అఖండ దీప స్థాపన, అఖండ నామ సప్తాహం( ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి) ప్రారంభించారు. స్వామి వారికి ఈ నెల 16వ తారీకు ఆదివారం కుంకుమార్చన, లలిత సహస్రనామం, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, మంగళవారం లక్ష తులసీ దళార్చన , బుధవారం: కర్పూర హారతి, ప్రత్యేక అభిషేకం, మధ్యాహ్న హారతి, నారాయణ సేవ (అన్న సంతర్పణ ) బాబా నగరోత్సవం జరుగునని బాపట్ల శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి



బాపట్ల, ఫిబ్రవరి 13రాయల్ జర్నలిజం అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గం పిట్టలవాని పాలెం మండలం సంగుపాలెం గ్రామానికి చెందిన కనిగంటి అరుణ కుమారి కి వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన రూ.2,50,046/- సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు గురువారం బాపట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీల్లో ముందస్తు అడ్మిషన్లు.. ఇంటర్ బోర్డు సీరియస్ వార్నింగ్

హైదరాబాద్ : రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో ముందస్తు అడ్మిషన్లపై ఇంటర్ బోర్డుకు ఫిర్యాదులు క్యూ కట్టాయి. దీనిపై ఇంటర్ బోర్డు బుధవారం ప్రకటన జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్ ప్రవేశాలు చేపడితే చర్యలు తప్పవని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు వార్నింగ్ ఇచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించి జూనియర్ కాలేజీల ఇంకా షెడ్యూల్ ఇవ్వలేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. అనుబంధ కాలేజీల గుర్తింపు అయ్యాకే అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థుల పేరెంట్స్‌కు సూచించింది. బోర్డు అడ్మిషన్ల షెడ్యుల్ విడుదల చేయకముందే కాలేజీలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టొద్దని జూనియర్ కాలేజీల యాజమన్యాలకు సూచించింది.ఈ నేపథ్యంలో ఇంటర్ ప్రవేశాలకు సంబంధించి తాము ఇంకా షెడ్యూల్ జారీ చేయలేదనీ, విద్యార్థులు- తల్లిదండ్రులు షెడ్యూల్‌కు ముందే ప్రవేశాలు చేపట్టరాదని సూచించింది. షెడ్యూల్ ఎప్పుడు విడుదల చేసేది త్వరలోనే అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడిస్తామని స్పష్టం చేసింది. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు కూడా ఇంటర్ బోర్డు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. కొత్త అకడమిక్ సెషన్‌కు ఇంటర్ బోర్డు ఇచ్చే షెడ్యూల్ ప్రకారంగానే ప్రవేశాలు చేపట్టాలని, ఇందుకు విరుద్ధంగా

## ఏపీలో డ్వాక్రా మహిళలకు తీపికబురు.. రూ.35 వేల నుంచి రూ.లక్షకు పెంపు




అమరావతి : ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని తెలిపింది. ఈ మేరకు పీఎంఏవై 2.0 కింద 5 లక్షల ఇళ్లు రాష్ట్రానికి వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఎస్టీలు, ఆదివాసీలు, ఎస్సీ, చేనేతలకు అదనపు సాయం అందిస్తారు. అయితే డ్వాక్రా మహిళలకు కూడా ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది.ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఐదేళ్లలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహ వసతి కల్పిస్తామన్నారు గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి. పీఎంఏవై (ప్రధానమంత్రి ఆవాస్ యోజన) 2.0 పథకం కింద కేంద్రం నుంచి 5 లక్షల ఇళ్లు రాష్ట్రానికి మంజూరయ్యేలా చూస్తామన్నారు. ఈ పథకం కింద అర్హుల ఎంపిక కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సర్వే జరుగుతోందని.. గ్రామీణ ప్రాంతాల్లో యూనిట్ ధర రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.5 లక్షలుగా నిర్ణయించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులకు రూ.లక్ష, ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50 వేల చొప్పున అదనంపు సాయం చేస్తుందన్నారు మంత్రి. ఒకవేళ లబ్ధిదారుల్లో డ్వాక్రా మహిళలు ఉంటే కనుక.. వారికి 3 శాతం వడ్డీతో రూ.35 వేల చొప్పున రుణం కూడా ఇప్పిస్తున్నామన్నారు. ఈ రుణాన్ని రూ.35 వేల నుంచి రూ.లక్షకు పెంచాలని భావిస్తున్నామన్నారు. ఈ ఏడాది చివరి వరకు పీఎంఏవై 1.0 పథకం గడువును పెంచారని.. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకం కింద 1.15 లక్షల ఇళ్లు పూర్తి చేసిందన్నారు. వచ్చే ఏడాది మార్చినాటికి మిగిలిన 7.35 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జూన్‌నాటికి లక్షన్నర ఇళ్లు పూర్తి చేస్తామన్నారు.గత ప్రభుత్వం సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకపోడంతో దాదాపు రూ.2,378 కోట్ల కేంద్రం నిధులు మురిగిపోయాయన్నారు మంత్రి పార్థసారథి. అలాగే గృహ నిర్మాణ నిధులు దాదాపు రూ. 3,598 కోట్లను మళ్లించి పేదలకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వం నిధులు సరిగా వినియోగించుకోకపోవడంతో ఇళ్లను కూడా సకాలంలో పూర్తి చేయలేకపోయారన్నారు. గత ప్రభుత్వం తప్పులు చేసి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని.. అర్హత ఉంటే చాలు ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామన్నారు. మరోవైపు త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్లను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

## ఏపీలో పింఛన్లు తీసుకునే వారికి గుడ్‌న్యూస్.. ఇకపై అలా కుదరదు, ప్రతి నెలా ఈ కొత్త రూల్ వర్తిస్తుంది



అమరావతి : ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి నెలా ఒకటిన ఉదయం ఇంటింటికి వెళ్లి పింఛన్ డబ్బుల్ని సచివాలయాల ఉద్యోగులు అందజేస్తున్నారు. అయితే పింఛన్ పంపిణీకి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్ డబ్బుల్ని లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి ఇవ్వాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.. ఒకచోటికి అందర్నీ పిలిచి ఇవ్వకూడదన్నారు. ఈ మేరకు ఆదేశాలను జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింఛన్‌లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పింఛన్ల పంపిణీని మరింత పారదర్శకంగా, పక్కాగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. ప్రతి నెలా ఒకటో తేదీనే అన్ని పింఛన్‌లను పంపిణీ చేస్తోంది.. మిగిలిన వారికి రెండో తేదీ పంపిణీ చేస్తారు. అయితే కొంతమంది సచివాలయ సిబ్బంది పింఛనుదారుల ఇళ్లకు వెళ్లకుండా కాలనీల్లో ఒకచోట కూర్చుని పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. స్థానికంగా నివాసం ఉండని వాళ్లకు వారి వద్దకే తీసుకువెళ్లి ఇస్తుండడంపై ఫిర్యాదులు వచ్చాయి.కొందరు ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వడం లేదని.. దగ్గరలోని ఇళ్లలోని లబ్ధిదారులను ఒక చోటుకే పిలిచి పింఛన్ డబ్బులు ఇస్తున్నారని.. అక్కడక్కడా వేరే గ్రామాల్లో ఉంటున్న వారికి అక్కడికే తీసుకెళ్లి ఇస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో సచివాలయ సిబ్బంది ప్రతి లబ్ధిదారుడికి వారు నివాసం ఉండే ఇంటికి వెళ్లి పంపిణీ చేసేలా మార్గదర్శకాలు జారీ చేశారు. ఇకపై ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు పంపిణీ చేయాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు.గత ప్రభుత్వంలో ఒక వాలంటీరు 50 ఇళ్లలో పింఛనుదారులకు వాలంటీరు ద్వారా పంపిణీ చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంపిణీలో మార్పులు చేశారు. ముగ్గురు వాలంటీర్ల పరిధిలోని పింఛనుదారులను ఒక క్లస్టర్‌గా చేసి.. గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇలా ఒక్కో క్లస్టర్ పరిధిలో 60 నుంచి 120 వరకు పింఛన్ లబ్ధిదారులు ఉంటున్నారు. ఇలా 60 నుంచి 120మందికి పింఛన్ పంపిణీ చేయడం భారమైనా సరే గత ప్రభుత్వం కంటే మెరుగ్గానే పంపిణీ చేస్తున్నామంటున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన (ఒక్క రోజులోనే) 90 నుంచి 95 శాతం పింఛన్ల పంపిణీ చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న వారి వివరాల కోసం సర్వే చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇంటి జియో కోఆర్డినేట్స్‌ను నమోదు చేశారు. ఈ నెల నుంచే పింఛన్ల పంపిణీలో మార్పులు చేశారు.. సర్వేలో సేకరించిన లబ్ధిదారుడి ఇంటి జియో కోఆర్డినేట్స్ ప్రకారం ఆ ఇంటికే వెళ్లి పింఛను మొత్తం అందించేలా యాప్‌లో మార్పు, చేర్పులు చేశారు. ఒకవేళ ఎవరైనా సచివాలయ సిబ్బంది లబ్ధిదారుడి ఇంటి దగ్గర కాకుండా మరో చోట పింఛన్ డబ్బులు ఇస్తే యాప్‌లో ఆ వివరాలు నమోదవుతాయి అంటున్నారు. మరో చోట పింఛన్ పంపిణీ చేస్తే దానిపై సంబంధిత ఉద్యోగి కచ్చితంగా వివరణ ఇవ్వాల్సి ఉంటుంది అంటున్నారు. అలాగే ఎవరైనా లబ్ధిదారులు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలోనో.. మరో ప్రాంతంలో చికిత్స తీసుకుంటున్నా ఆ వివరాలు తెలియజేయాల్సి ఉంది. ఇటీవల కాలంలో తరచుగా వేరే చోట పింఛన్లు తీసుకుంటున్న వారి వివరాలను పైఅధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పింఛన్ల పంపిణీలో మార్పులు చేశారు.. మార్గదర్శకాలు జారీ చేశారు.

## విదేశీ అతిథులు వచ్చాయండోయ్.. ఆ గ్రామంలో పక్షుల సందడి మామూలుగా లేదుగా..



అమరావతి : ప్రకాశం జిల్లాలో విదేశీ అతిథులు సందడి చేస్తున్నాయి. జిల్లాలోని కంభం మండలం తురిమెళ్ల గ్రామం చెరువులో యూరప్ దేశాల సంతతికి చెందిన నార్తన్ పిన్ టైజ్ పక్షులు దర్శనమిచ్చాయి. యూరప్ లో ప్రతికూల వాతావరణాన్ని తట్టుకోలేక డిసెంబర్ చివరి మాసం నుంచి మార్చి వరకు దక్షిణ భారతదేశానికి ఈ పక్షులు వలస వస్తాయని పక్షి ప్రేమికులు చెబుతున్నారు. దాదాపు 7వేల కిలోమీటర్లు ప్రయాణించి ఇవి దక్షిణ భారతదేశానికి చేరుకు ంటాయి. ప్రస్తుతం స్వల్ప మొత్తంలో తురిమెళ్ల గ్రామ చెరువులో ఈ పక్షులు సేద తీరుతున్నాయి. పగలంతా చెరువులో చేపలు వేటాడి ఆకలి తీర్చుకుంటాయి. రాత్రి వేళల్లో సమీప ప్రాంతాలలో చెట్లపై సేద తీరుతున్నాయి. ఈ పక్షులను గ్రామస్థులు ఎవరూ వేటాడరు. వేల కిలోమీటర్లు గాల్లో ఎగురుతూ తమ ప్రాంతానికి వస్తున్న ఈ విదేశీ పక్షులను గ్రామస్థులు అతిథులుగానే చూస్తారు. అతిథి మర్యాదలు చేయకపోయినా వాటి ప్రాణాలకు ముప్పు రాకుండా గ్రామస్థులు జాగ్రత్తలు తీసుకోవడం విశేషం.. సరిహద్దులు లేని ప్రపంచం పక్షుల సొంతం.. వలసలు వెళ్లడం అనేది మనుషులు, జంతువులకే కాదు పక్షులకు సహజమే.. కాలంతో పాటు ప్రాణులు మనుగడ కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలసలు వెళుతుంటాయి. వీటిలో పక్షుల వలసలకు ఎల్లలు ఉండవు. ఆకాశంలో ఎగురుకుంటూ కొన్ని వేల మైళ్ల దూరం ప్రయాణం చేస్తుంటాయి. ఖండాంతర వలసలు వెళ్లడం పక్షులకే సాధ్యం ఇలా వలసలు వచ్చే పక్షులు తమ గమ్యస్థానాలు చేరకముందే ఆకలితో అలసిపోయిన పరిస్థితుల్లో స్టాప్‌ఓవర్ సైట్‌కు చేరుకుని సేదతీరుతుం టాయి.అయితే రాను రాను పల్లెలు పట్టణాలుగా మారుతున్న పరిస్థితుల్లో పక్షుల స్టాప్ ఓవర్ సైట్లు తగ్గిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో పక్షులు తమ గమ్యం చేరుకోకముందే అలసిపోయి తాత్కాలిక షెల్టర్ జోన్లలో తలదాచుకుంటుంటాయి. రెగ్యులర్‌గా తమ గ్రామాలకు వచ్చే పక్షలను స్థానికులు అతిథులుగా భావించి రక్షిస్తుంటారు. అయితే కొత్త విడిది కేంద్రాల్లో బసకోసం వచ్చే పక్షులు వేటగాళ్లకు చిక్కి ప్రాణాలు కోల్పోతుంటాయి.

## పల్నాడులో పెరుగుతున్న పులుల సంఖ్య



అమరావతి :ఏపిలోనే అతి పెద్ద పులుల అభయారణ్యంగా శ్రీశైలం సాగర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పేరు గాంచింది. గత కొంతకాలంగా ఈ అభయారణ్యంలో పులల సంఖ్య పెరుగుతూ వస్తుంది. పల్నాడు జిల్లాలో వ్యాపించి ఉన్న నలమల ఫారెస్ట్ పరిధిలో ఉన్న అభయారణ్యంలో కూడా గతంలో కంటే పులల సంఖ్య పెరిగినట్లు భావిస్తున్నారు. ఈ నెల పదో తేదితో పులుల గణన పూర్తయింది. అయితే పూర్తి స్థాయి వివరాలను ఇంకా ఫారెస్ట్ అధికారులు విడుదల చేయలేదు. ప్రాథమిక అంచనాల ప్రకారం గతం కంటే వాటి సంఖ్య పెరిగినట్లు చెబుతున్నారు.పులుల రక్షణ కోసం ఈ అభయారణ్యంలో అనేక చర్యలు చేపట్టడంతో వాటి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సాసర్ పిట్స్(వన్యప్రాణులకు తాగునీరు అందేందుకు అడవుల్లో ఏర్పాటు చేసే గుంతలు) వద్దకు నీటి కోసం వచ్చిన పులులు ట్రాప్ కెమెరాలకు చిక్కాయి. ట్రాప్ కెమెరాలు, పాద ముద్రలు సేకరించిన పారెస్ట్ సిబ్బంది వీటి ఆధారంతోనే పులల సంఖ్యను లెక్కిస్తారు.రెండేళ్ల క్రితం పల్నాడు జిల్లా దుర్గి మండలం గజాపురం వద్ద వేసవిలో పులులు కనిపించాయి. రెండు పులులు కనిపించడమే కాకుండా ఆవుపై దాడి చేసి చంపేశాయి. అయితే తీవ్ర నీటి ఎద్దడి కారణంగా రక్షణ ప్రాంతం దాటి గ్రామాలవైపు వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. ఆ తర్వాత వెల్దుర్థి మండల పరిధిలోని నలమల ఫారెస్ట్‌లో మొత్తం ఆరు వరకూ పులులు ఉన్నట్లు అంచనా వేశారు. వీటిలో నాలుగు చిన్న పులలు అని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అటవీ సమీప ప్రాంతాల్లో వ్యవసాయ భూములున్న రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. అదే విధంగా అడవిలోకి వెళ్లే సమయంలో పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. రెండు మూడో రోజుల్లో నలమల అటవీ ప్రాంతం మొత్తంలో ఎన్ని పులులున్నాయో వాటి వివరాలను అధికారులు వెల్లడించే అవకాశం ఉంది.

## కూటమి నేతలు గ్రామాల్లోకి వెళ్లే పరిస్థితి లేదు: వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు..



అమరావతి : టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వెళ్లే వెళ్లే పరిస్థితులు లేవని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు హామీలు నిలబెట్టుకోకపోతే చొక్కాలు పట్టుకోవాలని కూటమి నేతలే ఎన్నికల ముందు చెప్పారన్నారు. కొన్నాళ్లుగా వేర్వేరు జిల్లాల నేతలతో సమావేశమవుతూ వస్తున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులతో సమావేశమ య్యారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటిని పూర్తిగా పక్కనపెట్టేశారని జగన్ ఆరోపించారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కాస్త బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ అయ్యిందన్నారు. ప్రజలు కూటమి నేతల కాలర్ పట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు.రాష్ట్రంలో స్కామ్‌లు తప్ప ఏమీ జరగడంలేదన్నారు వైఎస్ జగన్. యధేచ్ఛ గా ఇసుక స్కాం, లిక్కర్ స్కామ్‌లకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. వైసీపీ నేతలను తీవ్రవాదులపై పెట్టే కేసులను వేధించి జైళ్లలో పెట్టారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా, అన్యాయాలు చేసేవారెవ్వ రినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తప్పు చేసినవారిని చట్టంముందు నిలబెడతామన్నారు. జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా జగన్ 1.0 ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపైనే ఫోకస్ చేశామన్నారు. తమ కంటే ఎక్కువ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. మేనిఫెస్టోను చెత్తబుట్టలోకి విసిరేశారని జగన్ మండిపడ్డారు. జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటామన్నారు. వాళ్లకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. మార్చి నాటికి స్థానిక సంస్థలకు నాలుగేళ్ల పదవీకాలం ముగియబోతోందని.. తమ వాళ్లని పదవుల్లో కూర్చోబెట్టడానికి ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ప్రయత్నిస్తారని జగన్ ఆరోపించారు. ఈ క్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలపై మరిన్ని దొంగకేసులు పెడతారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ రెండే రెండు మున్సిపాలిటీలు గెలిచి ంది.. ప్రజాస్వామ్యానికి కట్టుబడి, ఆ ఫలితాలను గౌరవించామన్నారు జగన్. అయితే టీడీపీ తప్పుడు సంప్రదాయాలకు పాల్పడుతోందన్నారని ఆరోపించారు. గతంలో ముసలమ్మ కూడా బటన్లు నొక్కుతుందన్న చంద్రబాబు.. ఇప్పుడు ఎలా నొక్కాలో చెవిలో చెప్పాలంటున్నా రని విమర్శించారు. చంద్రబాబు చెప్పిన ప్రతి పథకం అబద్ధం, మోసం అని ఆరోపించారు.ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కినా మనకే ఈ పరిస్థితి ఉంటే.. ఇచ్చిన మాటను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం పరిస్థితి ఎలా ఉంటుందో అని కామెంట్ చేశారు. మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమేనని, అందరూ ధైర్యంగా ఉండాలని వైసీపీ నేతలకు ధైర్యం చెప్పారు.

# అత్యాచార బాధితురాలికి గర్భాన్ని తొలగించుకునే హక్కు ఉంది..

అమరావతి : లైంగిక వేధింపులకు గురైన మహిళకు వైద్యపరంగా తన గర్భాన్ని తొలగించుకునే హక్కు ఉందని అలహాబాద్ హైకోర్టు పేర్కొంది. 17 ఏళ్ల బాలిక తనకు బిడ్డ కావాలా వద్దా అని నిర్ణయించుకునే అవకాశాన్ని కల్పిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. లైంగిక వేధింపుల సందర్భంలో ఒక మహిళ తన గర్భాన్ని రద్దు చేసుకోకుండా అడ్డుకోవడం, ఆమెను మాతృత్వ బాధ్యతకు బంధించడం అంటే ఆమె గౌరవంగా జీవించే మానవ హక్కును హరించడమే అవుతుందని పేర్కొంది. తల్లి కావడానికి అవును లేదా కాదు అని చెప్పే హక్కు మహిళకు ఉందని కోర్టు తెలిపింది. బాధితురాలికి వైద్యపరంగా గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతి ఇస్తూ జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠి, జస్టిస్ ప్రశాంత్ కుమార్ లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాఖ్య చేసింది.భడోహికి చెందిన 17 ఏళ్ల బాలిక తండ్రి తన మైనర్ కుమార్తెను ప్రలోభపెట్టి, కిడ్నాప్ చేసి, అత్యాచారం చేశాడనే ఆరోపణలపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశాడు.

## అమెరికాలో ప్రధాని మోడీ: 36 గంటలు ప్లాన్ ఇదే.. కీలక అంశాలపై చర్చ..



న్యూఢిల్లీ : ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 10వ తేదీన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమావేశం ప్రారంభమైన సంగతి మీకు తెల్సిందే. ఈ సమావేశంలో ప్రధాని మోదీ కూడా మాట్లాడారు అలాగే సమావేశం తర్వాత భారతదేశం అండ్ ఫ్రాన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. దీని ప్రకారం, రెండు దేశాలు ాుx పరిశోధన అండ్ అప్లికేషన్‌లో సహకారాన్ని పెంచుకోవడానికి కట్టుబడి ఉన్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 3 రోజుల ఫ్రాన్స్ పర్యటనను ముగిసాక బుధవారం (ఫిబ్రవరి 12) అమెరికాకు చేరుకున్నారు. డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత వీరిద్దరూ తొలిసారి కలుసుకోనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలపై ట్రంప్ సుంకాలను పెంచుతూనే ఉన్నందున ఈ సమావేశం చాలా కీలకంగా పరిగణించబడుతుంది. అమెరికాకు మోడీ చేరుకున్నాక అమెరికన్ ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ వైట్ హౌస్ సమీపంలోని అధ్యక్ష అతిథి గృహం బ్లెయిర్ హౌస్‌లో బస చేస్తారు.వాషింగ్టన్ చేరుకున్న తర్వాత ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ, "భారతదేశం-అమెరికా ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నేను కృషి చేస్తాను" అని అన్నారు. అంతేకాకుండా దీని గురించి చాలా ఉత్సాహంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. తన 36 గంటల పర్యటనలో మోడీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కీలక అంశాలపై చర్చించనున్నారు.ప్రధాని మోదీ 36 గంటల అమెరికా పర్యటన ప్రణాళికలు: ప్రధాని మోదీ ఈరోజు సాయంత్రం 4 గంటలకు వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో వివిధ ద్వైపాక్షిక అంశాలు చర్చించబడే అవకాశం ఉంది. చైనా, రాడికల్ ఇస్లాం ముఖ్యమైన ముప్పులుగా పరిగనిస్తూ ఈ ఇద్దరు నాయకులు కీలకమైన ప్రపంచ సమస్యలను చర్చిస్తారు.ఈ పర్యటన విజయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధం కీలక పాత్ర పోషించనుంది. 2019 నుండి 2020లో ఒకరి దేశాలకు ఒకరు చేసిన పర్యటనల సందర్భంగా ఇద్దరు నాయకులు లోతైన సంబంధాన్ని ఏర్పరచుకున్నారు. 2019లో హ్యూస్టన్‌లో జరిగిన "హౌడీ మోడీ" కార్యక్రమం అలాగే 2020లో ట్రంప్ అహ్మదాబాద్ పర్యటన ఈ సంబంధానికి నిదర్శనాలు. ఇద్దరు నాయకులు బలమైన నాయకత్వం ఇంకా ఆర్థిక జాతీయ వాదానికి ప్రసిద్ధి.47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన నెల రోజుల్లోపు ఆయనను కలిసిన నాల్గవ దేశాధినేత ప్రధాని మోదీ అవుతారు. అంతకుముందు, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మొదట అమెరికాకు ప్రయాణించారు, ఆ తర్వాత జపాన్‌కు చెందిన షిగేరు ఇషిబా వెళ్లారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా %××% మంగళవారం అమెరికాకు వెళ్లారు. భారతదేశం-అమెరికా సంబంధాలలో వాణిజ్యం, భద్రతా సహకారం, ఇంధనం కీలకమైన దృష్టి కేంద్రాలుగా ఉద్భవించిన సమయంలో మోడీ-ట్రంప్ సమావేశం జరగడం గమనార్హం.

## 'తల్లికి వందనం' అమలు పై తాజా నిర్ణయం - అర్హతలు ఖరారు..!




అమరావతి : ఏపీ ప్రభుత్వం ఈ నెల 28న 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. 23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బడ్జెట్ కసరత్తులో భాగంగా అధికారులతో ముఖ్య మంత్రి చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించారు. ప్రాధాన్యతలను నిర్దేశించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు నిధులు పైన సూచనలు చేసారు. అందులో భాగంగా తల్లికి వందనం, రైతుల కు అమలు చేయాల్సిన అన్నదాత సుఖీభవ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**సంక్షేమం - కేటాయింపులు**

ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పెండింగ్ హామీల అమలు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రానున్న ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న కొత్త ఆర్థిక సంవత్సరం లో ఈ పథకాలు అమలుకు నిర్ణయించారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం మే నెల నుంచి మూడు విడతల్లో చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం పీఎం కిసన్ పథకం తరహాలో అమలు చేసేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే అధికారులు ఈ పథకం నిర్వహణ భారం.. తీసుకోవాల్సిన చర్యల పైన ప్రభు త్వానికి నివేదిక సమర్పించారు.

**నిబంధనలు ఖరారు**

ఇక, కీలమైన అమ్మఒడి పథకం అమలు పైన తాజాగా కసరత్తు మొదలైంది. ఈ ఏడాది జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం సమయంలో ఈ పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనుంది. 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇందులో ప్రాథమికంగా 69.16లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా విద్యాశాఖ లెక్క తేల్చింది. ఇక, ఈ పథకం అమలు కోసం దాదాపు రూ 10,300 కోట్లు అవసరమని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ మేరకు ప్రస్తుత బడ్జెట్ తయారీ లో ప్రతిపాదనలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఒకే విడతలో అమ్మఒడి పథకం కింద జూన్ లో నిధులు విడుదలకు సూత్ర ప్రాయంగా నిర్ణయించారు.

**పథకాలకు నిధులు**

తల్లికి వందనం పథకం అమలు కోసం విద్యార్థులకు 75 శాతం హాజరు నిబంధన కొనసాగనుంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపు లు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారుల కు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. దీంతో, మహిళలు - రైతులకు ఇచ్చిన హామీలకు ఈ బడ్జెట్ లో చేసే కేటాయింపులు ఏంటనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. అయితే, ప్రతీ మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని ఇచ్చిన హామీ అమలు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది బడ్జెట్ లో స్పష్టత రానుంది.

## పవన్ పర్యటనల వేళ- నారా లోకేష్ తీర్థయాత్ర



అమరావతి : మహా కుంభ మేళా 2025 వైభవంగా కొనసాగుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో పండగ వాతావరణం నెలకొంది. దేశం నలుమూలల నుంచీ వస్తోన్న కోట్లాది మంది భక్తులు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద గంగా-యమున-సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలను ఆచరిస్తోన్నారు. తమ మొక్కులు చెల్లించుకుంటోన్నారు. ఘాట్లన్నీ జనసంద్రం అవుతున్నాయి.కిందటి నెల 13వ తేదీన మహా కుంభమేళా ఆరంభమైన విషయం తెలిసిందే. 45 రోజుల పాటు అంటే ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగబోతోంది అతిపెద్ద ఆధ్యాత్మికోత్సవం. దేశ విదేశాల నుంచి కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరిస్తోన్నారు. త్రివేణి సంగమం ఘాట్లన్నీ కూడా పోటెత్తాయి. మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం నాడు ఏకంగా రెండు కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించడం అంటే మాటలు కాదు. సాయంత్రం 6 గంటల వరకు 1.90 కోట్ల మంది భక్తులు స్నానాలను ఆచరించనట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. రాత్రి వరకూ మరో 10 లక్షల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు.జనవరి 13వ తేదీ నుంచి ఈ నెల 12వ తేదీ అంటే మంగళవారం వరకు 48 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు. భక్తల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ప్రయాగ్‌రాజ్, త్రివేణి సంగమం ఘాట్లన్నింటినీ నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది ప్రభుత్వం. ఘాట్లకు వెళ్లే మార్గాలన్నింట్లో వాహనాల రాకపోకలను నిషేధించింది. కాగా- ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగస్వామ్యులు కానున్నారు ఏపీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఆయన భార్య బ్రాహ్మణి. ఈ నెల 17వ తేదీన ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరి వెళ్లనున్నారు నారా లోకేష్ దంపతులు. మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించనున్నారు. అనంతరం వారాణశీకి బయలుదేరి వెళ్లనున్నారు. కాశీ క్షేత్రపాలకుడైన మహా కాలభైరవేశ్వరుడి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తరువాత కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకుంటారు. విశ్వనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నారు. వారణాశి ఘాట్‌లను సందర్శించి, గంగా హారతిలో పాల్గొనే అవకాశం ఉంది.కాగా- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఆలయ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆయన ఆలయ దర్శనానికి శ్రీకారం చుట్టారు. కేరళలోని అగస్తేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. కుమారుడు అకీరా నందన్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

## కరకట్ట ఇంటికి గుర్తింపు ఇచ్చుకున్న చంద్రబాబు..? జీవో జారీ..!

అమరావతి : ఏపీలో సీఎం చంద్రబాబు ప్రస్తుతం నివసిస్తున్న ఉండవల్లి కరకట్ట ఇంటి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. కృష్ణానది ఎఫ్ టీఎల్ పరిధిని అతిక్రమించి ఈ ప్రైవేటు నిర్మాణం చేపట్టారంటూ గతంలో దీనిపై వివాదం తలెత్తింది. పారిశ్రామికవేత్త లింగమేనని రమేశ్ కు చెందిన ఈ నివాసం నిర్మాణంలో ఉల్లంఘనలు ఉన్నాయంటూ గతంలో వైసీపీ ప్రభుత్వం చర్యలకు దిగింది. దీంతో రమేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు ఇప్పటికీ పెండింగ్ లోనే ఉంది.ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంగా ఉన్న చంద్రబాబు నివసిస్తున్న ఉండవల్లి కరకట్ట ఇంటిని గతంలో వైసీపీ హయాంలో విపక్ష నేతగా ఉండగా కూడా ఆయన అధికారిక నివాసంగా గుర్తించారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి వాణీ మోహన్ ఉత్తర్వులు ఇచ్చారు. 2019 జూన్ 13 నుంచి 2024 జూన్ 11 మధ్య ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు అధికారిక నివాసంగా దీన్ని గుర్తిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉన్నందున తుది ఉత్తర్వులకు లోబడి ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు జీవోలో వెల్లడించారు.గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా చంద్రబాబు ఉండవల్లిలోని కృష్ణానది కరకట్టపై ఉన్న ఈ ఇంటిని లింగమనేని రమేశ్ నుంచి తీసుకున్నారు. అయితే వీరిద్దరి మధ్య లీజు ఉందా లేదా అనేది తెలియదు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు ఇంటి పక్కనే ఉన్న ప్రజా వేదికను నిబంధనల ఉల్లంఘించి నిర్మించారని గుర్తించిన అధికారులు... అప్పటి సీఎం జగన్ ఆదేశాలతో కూల్చేశారు. అనంతరం చంద్రబాబు ఇంటిని కూడా కూల్చేందుకు సిద్ధమయ్యారు. దీంతో దీని యజమాని లింగమనేని రమేశ్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు స్టే ఇచ్చింది. అదే సమయంలో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఈ ఇంటిని అధికారిక నివాసంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోలేదు. ఇప్పుడు చంద్రబాబు తన ప్రభుత్వంలో అధికారులతో ఈ గుర్తింపు ఇప్పించుకున్నారు.

## ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 300 ప్లస్, కాంగ్రెస్ డౌన్



అమరావతి : దేశంలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే మళ్లీ భారతీయ జనతా పార్టీనే భారీ మెజార్టీతో అధికార చేపడుతుందని ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే తేల్చింది. ఇప్పటికిప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ 343 స్థానాల్లో విజయం సాధిస్తుందని ఇండియా టుడే సీఓటర్ మూడ్ ఆఫ్ ది నేషన్ ఓపీనియన్ పోల్ వెల్లడించింది.ఇక, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 232 స్థానాలు సాధించిన కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమికి భారీగా స్థానాలు తగ్గి 188 సీట్లకే పరిమితమవుతుందని తాజా సర్వే తేల్చింది. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 వరకు అన్ని లోక్‌సభ నియోజ కవర్గాల్లోని 1,25,123 మందిని సర్వే చేయగా ఈ విషయాలు వెలుగుచూశాయి. ఓట్ షేర్ కూడా ఎన్డీఏకు 3 శాతం పెరిగి 47 శాతం సాధిస్తుందని తెలిపింది. ఇండియా కూటమి కేవలం 1 శాతం ఓట్లను పెంచుకుంటుందని పేర్కొంది.ఇప్పటికిప్పుడు ఈరోజే ఎన్నికలు జరిగితే బీజేపీ ఒంటరిగానే 281 సీట్లను సాధిస్తుందని ఇండియా టుడే సర్వే స్పష్టం చేసింది. ఇక, కాంగ్రెస్ పార్టీ ఇంతకుముందు వచ్చిన 99 స్థానాల నుంచి 78కి పడిపోతుందని అంచనా వేసింది. బీజేపీకి 3 శాతం ఓటింగ్ పెరగడంతో 41 శాతానికి చేరనుండగా. కాంగ్రెస్ పార్టీ మాత్రం 20 శాతం దగ్గరే నిలిచిపోయింది.కాంగ్రెస్ పార్టీ నాయకత్వ లోపంతో బాధపడుతోందని, అది ఆ పార్టీ నిర్మాణంలోనే ఉందని రాజకీయ విశ్లేషకులు యామిని అయ్యర్ ఇండియా టుడేతో అన్నారు. కాగా, గత ఎన్నికల్లో 400 సీట్లు సాధించాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుని చ్చినప్పటికీ.. ఆ మార్క్ సాధించలేక పోయింది. అంతేగాక, ప్రభుత్వ ఏర్పాటులో బీహార్ సీఎం, జేడీయూ నేత నితీష్ కుమార్, ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మద్దతుతో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే.బీజేపీని 400 సీట్ల నినాదమే దెబ్బతీసిందని తెలుస్తోంది. 400 సీట్లు వస్తే బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసింది. దీంతో దళిత, ఓబీసీ ఓట్లను బీజేపీకి దూరం చేసే కాంగ్రెస్ ప్రయత్నం కొంతమేర సఫలీకృతమైనట్లు తెలుస్తోంది. అయితే, సార్వత్రికి ఎన్నిలు జరిగిన ఆరు నెలల తర్వాత వరుసగా జరిగిన మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం గమనార్హం. ఢిల్లీలో దాదాపు 27 తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చింది.

# Yunus Govt in the crosshair

Bangladesh army shifts away from the Yunus Government as it calls for stronger ties with India amid chaos and downward slideBangladesh is currently facing a period of political uncertainty and unrest as the government led by Muhammad Yunus finds itself increasingly at odds with the country's powerful military establishment. The recent statements made by General Waker-uz-Zaman, the Chief of Army Staff, at the Dhaka International Marathon 2025, indicate a significant shift in the military's stance towards the civilian government. His emphasis on peace, stability and international cooperation—particularly with India—suggests growing dissatisfaction within the army ranks regarding the Yunus administration's policies and governance approach. The military in Bangladesh has historically played a crucial role in maintaining internal stability, often stepping in when political crises spiral out of control. With political tensions escalating under the Yunus government, the army appears to be distancing itself from the administration, signalling a potential realignment in the country's power dynamics. Several factors seem to be driving the military's dissatisfaction with the Yunus government. This indicates the military's concerns over the deteriorating economic conditions and increasing social divisions under Yunus's leadership. Persistent political unrest could be damaging to foreign investments and economic growth, both of which are essential for national development.The military appears to be worried about governance inefficiencies and security concerns, especially as political violence and mass protests become more frequent. The Yunus government's inability to control these disruptions may be viewed as a failure to ensure stability, a key concern for the army. Bangladesh's military leadership



values strong bilateral relations with key regional powers. General Waker's remarks about India underscore the army's desire for a pragmatic foreign policy approach that prioritises stability and mutual benefits rather than ideological stances or populist rhetoric. General Waker-uz-Zaman's statement emphasising India as an important neighbour and a key partner in regional security and economic cooperation suggests a strategic recalibration in Bangladesh's foreign policy. His remarks that Bangladesh "depends on India in many matters" and that both countries should respect each other's strategic interests signal a clear endorsement of closer ties with New Delhi. India and Bangladesh share deep economic linkages, including trade, energy cooperation and infrastructure projects. A stable relationship with India ensures continued economic growth and regional connectivity. Cooperation in counterterrorism efforts and border management is crucial for maintaining peace and stability. Bangladesh's military leadership might be viewing stronger ties with India as a means to maintain a balanced foreign policy, ensuring that Dhaka does not become overly reliant on any single regional power. the balance of power between the civilian leadership and the military will be crucial in determining the country's direction in the coming months.

# The MBA dilemma: Why degrees alone no longer guarantee success

Once considered a guaranteed gateway to lucrative careers, the MBA is under scrutiny as unemployment rates rise—even among graduates from elite institutionsThe job market for MBA graduates has reached a critical juncture, sparking conversations that resonate with a growing number of aspirants and professionals grappling with the changing realities of employment. Once seen as a surefire ticket to high-paying corporate roles, the MBA degree is scrutinised for relevance in an evolving economic landscape. This issue is not confined to India alone; even graduates from elite institutions like Harvard, Stanford, and Wharton feel the squeeze. The Wall Street Journal recently reported that in 2024, 23 per cent of Harvard Business School's MBA graduates were jobless. Other top-tier business schools like Stanford and Wharton have seen similar dips, with unemployment rates hovering around 20 per cent.The problem is not just limited to the United States. According to the International Labour Organisation's Global Employment Trends for Youth 2024, 13 per cent of the global youth labour force was unemployed in 2023—a staggering figure representing nearly 65 million people. This unsettling trend makes traditional, generalist MBA degrees less appealing than targeted skill certifications. A recent Forbes report highlighted how some MBA graduates have succeeded by lowering their expectations and opting for less conventional roles. In an era where industries are shifting dynamically, the rigid, cookie-cutter MBA model is struggling to keep pace. The need for a 360-degree reimagination of this degree has never been more pressing.

**Degrees Alone Won't Cut It Anymore**

One fundamental truth is becoming evident: degrees alone no longer guarantee job or entrepreneurship security. The future belongs to professionals who continuously upskill and adapt to meet the ever-changing demands of the workforce. What used to be a clear,



structured career trajectory for MBA graduates—typically leading to consulting, finance, or management roles—is now blurred. The stark reality is that a prestigious qualification, while valuable, no longer provides immunity against unemployment or underemployment. Even more telling is the global shift in job seekers' mindsets. While travelling to Canada, I recently observed an MBA graduate running a salon branded "MBA Barber Shop." This reflects an important reality—many skilled gig jobs are vital for holistic growth, but traditional academic pathways have often dismissed such careers as unworthy. Yet, most developed nations respect one's skills rather than qualifications or family background. We must ask: Why doesn't Indian society do the same?

**Skill Respect Over Degree Prestige**

The changing job landscape demands a fundamental shift in how we perceive employment, education, and career success. Skill acquisition is about individuals learning new competencies and families being sensitised to alternative career paths. It is about communities understanding the implications of an evolving job market. It is about cities and regions acknowledging and respecting those who possess the skills necessary to sustain a livelihood, irrespective of whether they hold an MBA or a B.Tech degree.The MBA has been a gateway to professional and financial success for decades. However, the economy's evolution demands a departure from this narrow thinking. In India and many other countries, social conditioning has led to an unspoken hierarchy of professions. White-collar corporate roles are celebrated, while vocational or blue-collar jobs are often overlooked. This mindset is outdated and damaging in a world where adaptability and skills matter more than mere academic credentials.

**A 360-Degree Skills Revolution**

What we need now is a complete rethinking of education and skill development. The traditional MBA must evolve from a broad-spectrum business degree into a dynamic, skills-focused program that integrates emerging industry trends. A 360-degree approach should include everything from finance to marketing and HR.MBA programmes must incorporate niche skills such as data analytics, digital transformation, sustainability management and entrepreneurship in beauty-wellness, the most emerging sector. Instead of theoretical coursework, there should be a stronger focus on apprenticeships, live projects and problem-solving in real-world business scenarios.Understanding AI, automation, and emerging technologies should be a core part of the curriculum to prepare graduates for future-ready roles. Rather than treating entrepreneurship as an alternative, business schools should actively promote and equip students with the skills to start and sustain their ventures. Business schools must recognise the gig economy's rise and train students to navigate freelance and contract-based work models.

**Beyond Livelihood—Dignity in Work**

Redefining career success means placing equal value on all forms of work. Whether a person is an MBA graduate managing a corporate division, an AI consultant, a skilled tradesperson, or a self-employed barber, their ability to contribute meaningfully to society matters. The prestige of a job should be measured not by its title but by its impact and sustainability.Parents, educators, and policymakers have a role in fostering this change. We must instil in young minds that success is not confined to traditional white-collar professions. Regardless of their chosen field, a skilled individual should be celebrated just as much as a corporate executive. If an MBA graduate decides to become an artisan, a chef, a salon owner or a renewable energy technician, they should be seen as pioneers, not failures.

**The Need for Institutional Change**

Educational institutions must move beyond outdated frameworks and align themselves with industry demands. Business schools should foster adaptive thinking, preparing students for unconventional but lucrative career paths. The focus should be on problem-solving, digital proficiency, and entrepreneurial agility rather than rigid academic theories.Governments and industries should also contribute by incentivising skill-based education. Scholarships, subsidies, and awareness campaigns can help shift societal perspectives on what constitutes a respectable and rewarding career.

Conclusion: A Future Built on Skills

Once a golden ticket to corporate success, the MBA faces an existential crisis. If it is to remain relevant, it must undergo radical transformation. A degree is no longer a guarantee; what truly matters is an individual's ability to adapt, innovate, and deliver value in an ever-changing world.As a society, we need to support and encourage young professionals in their quest to discover their true potential—even in jobs that were once considered "odd." In reality, no job is odd; what matters is its necessity and impact. By embracing a 360-degree perspective on skills and careers, we can build a more inclusive, resilient, and future-ready workforce. The time for change is now.

# Building a future for women in science

Trailblazing women scientists continue to defy the odds, proving that inclusion is not just a matter of fairness but a necessity for scientific and societal progress In the 21st century, where scientific breakthroughs continue to shape our world, the persistent underrepresentation of women in science remains a glaring issue. Women have been at the forefront of some of the greatest scientific achievements across the globe in diverse fields from basic science to space science. Despite these inspiring role models, systemic barriers continue to stifle women's participation in science, technology, engineering, and mathematics (STEM). It's time we confront these challenges and build a future where women can truly thrive in science. What kind of scientific world are we building if we exclude half of our population?Without the full participation of women, we lose access to a vast pool of talent, creativity, and innovative solutions that could address some of our biggest challenges. Many girls are discouraged from pursuing science from a young age due to stereotypes that frame these fields as "unsuitable" or "too difficult." The so-called "leaky pipeline" begins to take its toll as early as high school, with fewer girls opting for science-related studies and careers.Even for those who break through these initial hurdles, the challenges persist in higher education and professional life. Women in research face a lack of mentorship, unequal access to funding and systemic biases in hiring and promotions.The numbers speak for themselves: UNESCO reports that only 35 per cent of STEM students globally are women, and their representation in leadership roles remains even lower. In India, the All India Survey on Higher Education (AISHE) confirms that while the number of women pursuing science has grown, their presence in top research positions and leadership roles is still dismal.Despite these odds, many Indian women scientists have defied the status quo and achieved remarkable success. Dr Indira Hinduja revolutionised reproductive medicine by developing India's first test-tube baby in 1986 and pioneering the gamete intrafallopian transfer (GIFT) technique. Dr Soumya Swaminathan's leadership as Chief Scientist at the World Health Organization (WHO) played a crucial role in global health



policy. Kalpana Kalahasti, a senior scientist at ISRO, was instrumental in India's triumphant Chandrayaan-3 mission and earned a spot in Nature's list of notable figures in 2023. These trailblazers not only pushed the boundaries of scientific knowledge but also broke societal barriers, paving the way for future generations of women in science. Does this make any difference to the society? Society benefits from more inclusive and comprehensive solutions when women are at the forefront of scientific innovation. Areas like maternal health, gender-specific medicine and community health interventions often flourish because of women scientists who understand these challenges firsthand. Inclusion isn't just about fairness—it's about enriching science itself. So, how do we move forward? Building a future for women in science requires collective effort on multiple fronts.We must dismantle the structural barriers hindering women's advancement, provide mentorship programmes and promote policies that ensure equal hiring, funding, and career progression opportunities. Educational institutions should actively encourage girls to pursue STEM fields, while workplaces must offer flexible work environments that allow women to balance personal and professional responsibilities.It is time to tear down these barriers and build a future where every young girl who dreams of becoming a scientist can do so without limitations. When women are given equal opportunities to contribute to science, we all stand to gain—from groundbreaking discoveries to a more inclusive and prosperous world.

# Mann ki baat: Leading the global revival of radio

As we celebrate World Radio Day, Mann Ki Baat reminds us that the essence of communication remains the same—connecting, inspiring and bringing people together Radio is not just a medium; it is a lifeline that transcends borders, connects people and amplifies voices. On World Radio Day, as the world celebrates the power of this enduring platform, India stands at the forefront of a remarkable communication revolution. Prime Minister Narendra Modi's monthly broadcast, Mann Ki Baat, which recently aired its 118th episode, exemplifies how radio is experiencing a renaissance in the digital age, proving to be one of the most effective tools of governance, inspiration, and soft power diplomacy. When UNESCO designated February 13 as World Radio Day in 2011, the objective was clear: to recognise the influence of radio in fostering dialogue, spreading awareness, and bridging communities worldwide.In India, Mann Ki Baat is a testimony to the enduring power of radio. Launched in 2014, this monthly programme has transformed into one of the largest and most effective communication experiments in the world, reaching millions of listeners not just in India but globally.With an unparalleled ability to engage audiences through storytelling, Modi's initiative underscores the relevance of radio in an era dominated by digital noise. At a time when many predicted the decline of traditional radio, Mann Ki Baat has revived and redefined its significance.The programme's strength lies in its simplicity and relatability. Every episode delivers



not just policy discussions but also inspirational stories of common citizens, grassroots innovations, cultural heritage and national achievements. The 118th episode was no different, weaving narratives that resonated with the spirit of nation-building, environmental consciousness, and collective responsibility. Beyond its national appeal, Mann Ki Baat has become an instrument of India's soft power diplomacy. The global Indian diaspora tunes in eagerly, fostering a sense of connection with the homeland. The broadcast's reach extends beyond national boundaries, often being translated into multiple languages, including regional South Asian tongues, strengthening India's diplomatic and cultural ties with neighbouring nations. As India emerges as a global leader, leveraging radio as a tool for soft power projection enhances its image as a nation that values dialogue, shared heritage and cooperation. South Asia, a region bound by deep historical, cultural, and linguistic ties, finds an unexpected bridge in Mann Ki Baat.The programme's themes—self-reliance, community-driven initiatives, environmental sustainability and youth empowerment—are not just relevant to India but also resonate with India's neighbours. In an era where integration efforts in South Asia often face political roadblocks, the revival of radio as a medium of cultural and ideological exchange holds immense potential. India's radio diplomacy, through Mann Ki Baat, can become a catalyst for fostering deeper South Asian engagement, promoting shared developmental narratives, and creating common aspirations among regional populations.The 118th episode once again demonstrated how radio can be used as a participatory medium. Modi's interactions with citizens, his references to letters and messages from listeners, and his emphasis on people-centric governance make Mann Ki Baat an inclusive space for dialogue. Unlike social media platforms that are often fragmented and dominated by echo chambers, radio, through this programme, emerges as a unifying force that connects the masses uninterruptedly and intimately. From the fishermen in Tamil Nadu to the farmers in Punjab, from students in Meghalaya to entrepreneurs in Gujarat, Mann Ki Baat speaks to every Indian, transcending linguistic, geographic, and socio-economic barriers. It harnesses the power of storytelling to amplify the voices of unsung heroes, small businesses, and cultural custodians.Radio has always been a tool of influence, but Mann Ki Baat takes it a step further by combining traditional broadcasting with modern digital integration. The program is simultaneously aired on multiple platforms, including community radio stations, AIR (All India Radio), podcasts, and social media channels.This hybrid model ensures that the message reaches every demographic, from the rural farmer with a transistor radio to the urban professional tuning in via a smartphone app. On World Radio Day, as global discussions revolve around the revival and impact of radio, Mann Ki Baat stands as a shining example of how the medium can be harnessed for nation-building and diplomacy. Countries across the world can draw lessons from India's use of radio as a tool for constructive engagement, leadership communication, and global outreach. In an era where polarization is rampant, radio's ability to create a sense of collective consciousness is more valuable than ever. India, with its vast diversity, has found in Mann Ki Baat a unifying voice that reflects the aspirations of its people. The power of voice, the magic of words, and the intimacy of audio storytelling are elements that make this programme not just a political initiative but a cultural phenomenon.As the world looks for ways to reinvigorate traditional communication platforms, India's example showcases that radio is not just surviving but thriving in the digital age. Mann Ki Baat is leading this revival, proving that in the cacophony of digital noise, the human voice still holds the power to unite and inspire.










# ఆ విరామమే నాకు కలిసొచ్చింది.. డ్రెస్సింగ్ రూమ్ మొత్తం జోష్‌లో ఉంది: శ్రేయస్ అయ్యర్



..భారత జట్టుకు దూరంగా ఉండటమే తనకు కలిసొచ్చిందని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పుడు మధ్యలో దొరికిన విరామంలో తన టెక్నిక్‌పై ఫోకస్ పెట్టానని, ముఖ్యంగా డ్రాప్-ఇన్ షాట్స్‌తో సింగిల్స్ తీయడం నేర్చుకున్నానని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. తొలి వన్డేలో విరాట్ కోహ్లీ మోకాలికి వాపు రావడంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో నెంబర్ 4 స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.

**దుమ్మురేపిన అయ్యర్..**

తొలి వన్డేలో 59 పరుగులు చేసిన అయ్యర్.. రెండో వన్డేలో 44 పరుగులు.. మూడో వన్డేలో 78 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ అనంతరం తన బ్యాటింగ్‌పై మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. దేశవాళీ క్రికెట్ సందర్భంగా ప్రతీ బంతి కట్, ఫుల్ షాట్స్ ఆడకుండా.. స్ట్రైక్ రొటేట్ చేయడం ఎంత ముఖ్యమో తెలుసుకున్నానని చెప్పాడు. ముఖ్యంగా శరీరానికి దగ్గరగా వచ్చే బంతులను సింగిల్స్‌గా మల్చడం సంతృప్తినిచ్చిందని చెప్పాడు.తొలి వన్డేలో వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత ధాటిగా ఆడి మూమెంటమ్ తీసుకురావాలనుకున్నాను. బంతిని క్లీన్‌గా హిట్ చేసే ప్రయత్నం చేశాను. నా బలాలను నమ్ముకొని పరుగులు రాబట్టే ప్రయత్నం చేశాను. రెండో వన్డేలో మ్యాచ్‌ను ముగించాలనే ఆలోచనతో బ్యాటింగ్ చేశాను. చివరి మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ అద్భుతమైన ప్లాట్‌ఫామ్ సెట్ చేశారు. అది నాకు ఉపయోగపడింది. అయితే ఈ మ్యాచ్‌లో నేను సెంచరీ చేస్తే బాగుండేది.

**నా టెక్నిక్‌ను మెరుగైంది..**

దేశవాళీ క్రికెట్ ఆడే సమయంలో దొరికిన విరామాన్ని నా టెక్నిక్‌ను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగించుకున్నాను. ముఖ్యంగా డ్రాప్-ఇన్ షాట్స్‌తో సింగిల్స్ తీయడం నేర్చుకున్నాను. ఎప్పుడూ కట్స్, పుల్ షాట్స్ ఆడటం కాకుండా సింగిల్స్ తీయడం కూడా ముఖ్యమనే విషయాన్ని తెలుసుకున్నాను. శరీరానికి దగ్గరగా వచ్చే బంతులను సింగిల్స్‌గా మలుస్తుండటం నాకు సంతృప్తినిస్తోంది.డ్రెస్సింగ్ రూమ్ అంతా మంచి జోష్‌లో ఉంది. జట్టులో ప్రతీ ఆటగాడు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌ను గెలిచి ఛాంపియన్స్ ట్రోఫీకి ఈ ఉత్సాహాన్ని తీసుకెళ్లడం గొప్ప విషయం. ఈ మూడు వన్డేల్లో ప్రతీ ఆటగాడు ఎలా బాధ్యత తీసుకున్నారో చూడవచ్చు. కీలకమైన పరుగులు చేయడం.. వికెట్లు తీయడం చాలా ముఖ్యం. ఈ సిరీస్‌లో జట్టుగా మేం రాణించాం. టీమ్‌గా మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తాం. సిరీస్‌లో ఉత్తమ ఫీల్డర్‌గా అవార్డును నేను పొందుతానని ఆశిస్తున్నాను. ఈ సిరీస్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్ నాకే దక్కుతుందనే ఆశిస్తున్నాను.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

# కోహ్లీ కాదు.. ఆర్సీబీ కొత్త కెప్టెన్ అతడే.. ఇదే ఫిక్స్!!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు గుడ్ న్యూస్. గత 17 ఐపీఎల్ సీజన్లలో ఒక్కసారి కూడా ట్రోఫీ గెలవలేకపోయిన ఆర్సీబీ.. ఈసారి కొత్త కెప్టెన్సీతో బరిలోకి దిగేందుకు సిద్ధమైంది. అయితే ఇప్పటి వరకు కోహ్లీ పేరు ప్రచారంలో ఉండగా.. తాజాగా మరో కొత్త పేరు తెరపైకి వచ్చింది. అతడికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించడం దాదాపుగా ఖాయమైపోయిందని తెలిసింది. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరో తెలుసుకుందాం.పైకి బలంగా కనిపిస్తుంది. అలాగే కొన్ని మ్యాచుల్లో మెరుపులు కూడా మెరిపిస్తుంది. కానీ లీగ్ పూర్తయ్యే సమయానికి ఆ జట్టు చేతిలో కప్పు మాత్రం కనిపించదు. అదే ఆర్సీబీ అన్న సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లీ లాంటి స్టార్ బ్యాటర్?ఉన్నా ఆ జట్టు తలరాత ఇప్పటి వరకు మారలేదు. అయినప్పటికీ క్రేజ్ విషయంలో మాత్రం అగ్రశ్రేణి జట్లతో సమానంగా ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకుంది ఆర్సీబీ. ఎప్పటి లాగే ఈ సారి కూడా ఈ సాలా కప్ నమ్ దే అంటూ బరిలోకి దిగనుంది.అయితే కోహ్లీ కెప్టెన్ గా దిగిపోయాక.. ఫాఫ్ డుప్లెసిస్ అయినా ఆర్సీబీ తలరాత మారుస్తాడనుకుంటే అది జరగలేదు. దీంతో అతడిని పక్కకు పెట్టేసింది యాజమాన్యం. ఈ క్రమంలో తాజా సీజన్ కు ఎవరు సారథ్యం వహిస్తారనే ప్రచారం గత కొద్ది రోజులుగా సాగుతూనే ఉంది. కోహ్లీనే మళ్లీ సారథ్య బాధ్యతలు తీసుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు మరో రెండు కొత్త పేర్లు తెరపైకి వచ్చాయి. విరాట్ కెప్టెన్సీ తీసుకోవడానికి ఆసక్తి చూపకపోవడంతో.. యువ ఆటగాడు రజత్ పాటిదార్ పేరు గట్టిగా వినిపిస్తోంది. జట్టు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని.. రూ.11 కోట్లకు కొనుగోలు చేసిన అతడికే జట్టు పగ్గాలు అప్పజెప్పనుంది తెలిసింది.పాటిదార్ ఇప్పటికే సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీలో మధ్యప్రదేశ్ కెప్టెన్ గా తన జట్టును ఫైనల్ కు తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించాడు. ఈ సీజన్లో 9 ఇన్నింగ్స్ లో 428 పరుగులతో సెకండ్ హైయెస్ట్ రన్నర్ గా నిలిచాడు. ఐపీఎల్ లోనూ రజత్ పాటిదార్ తన బ్యాటింగ్ స్కిల్స్ తో ఆకట్టుకున్నాడు. మొత్తం 27 మ్యాచ్‌లు ఆడి, 799 పరుగులు చేశాడు. ఇందులో 7 అర్ధశతకాలు, ఒక శతకం ఉన్నాయి. ఐపీఎల్ లో అతడి అత్యధిక వ్యక్తిగత స్కోం

# తెలుగు తెరపై చారిత్రాత్మక నేపథ్యం సరికొత్తగా!



భారతదేశ సినీ చరిత్రలో చారిత్రాత్మక నేపథ్యంలో ఇప్పటికే ఎన్నో సినిమాలు తెరకెక్కాయి. ముఖ్యంగా ఇలాంటి చిత్రాలకు బాలీవుడ్ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది. వాస్తవ కథలతో పాటు..చరిత్రల్ని తవ్వితీయడం అన్నది బాలీవుడ్ కే చెల్లింది. అయితే అక్కడ అన్ని చరిత్రలు సక్సెస్ అయింది లేదు. ఆ కథని డ్రెమటైజ్ చేసే క్రమంలో దొర్లిన తప్పిదాలతో వందల కోట్లు రూపాయలు నష్టాల పాలు జరిగింది. ఇలాంటి ప్రయత్నాలు సౌత్ ఇండస్ట్రీలో పెద్దగా జరగవు.చేసినా అలాంటి కథని కమర్శియలైజ్ చేయడంలో తెలుగు రైటర్లు తెలివిగా వ్యవహరిస్తుంటారు. తాజాగా పాన్ ఇండియాలో అలాంటి చిత్రాలు కొన్ని రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. 2025లో రిలీజ్ అవుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. నిఖిల్ హీరోగా స్వయంభు తెరకెక్కుతోంది. భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. ఇది చోళుల కథ. సినిమా సెట్స్ కి వెళ్లి చాలా కాలమవుతుంది. ఇంకా సెట్స్ లో నే ఉంది.చారిత్రాత్మక కథ కావడంతో సెట్స్ లోనూ టీమ్ సవాళ్లు ఎదుర్కుంటుంది. ఈ సినిమా కోసం నిఖిల్ కత్తి యుద్ధం, గుర్రపుస్వారిపై ప్రత్యేక శిక్షణ తీసుకుని బరిలోకి దిగాడు. ఇక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా జ్యోతికృష్ణ తెరకెక్కిస్తోన్న తొలి పాన్ ఇండియా చిత్రం హరిహరవీరమల్లు. ఈ సినిమా కథ మొఘల సామ్రాజ్యానికి సంబంధం చింది. ఇందులో ఔరంగజేబు పాత్రలో బాబి డియోల్ నటిస్తున్నాడు.మొఘల సామ్రజ్యంలో కొంత కథని మాత్రమే తీసుకుని దీన్ని రెండు భాగాలు తెరకెక్కిస్తున్నారు. పవన్ కళ్యాణ్ వీరమల్లు పాత్రలో కనిపిస్తాడు. అలాగే యంగ్ హీరో తేజ సజ్జా నటిస్తోన్న మిరాయ్ కూడా చారిత్రాత్మక అంశాలున్న కథనే. బేస్ పాయింట్ మాత్రమే తీసుకుని తెరపై కొత్తగా ప్రజెంట్ చేయబోతున్నారు. అలాగే యువ సామ్రాట్ నాగ చైతన్య కూడా ఇదే వరల్డ్ లోకి అడుగు పెడుతున్నాడు. ఈసినిమాలన్నీ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.ఇటీవలే తెనాలి రామకృష్ణ కథని నాగ చైతన్యతో తెరకెక్కిస్తానని చందు మొండేటి ప్రామిస్ చేసారు. ఇది చందు మార్క్ మూవీగా ఉండబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుంది? అన్నది మాత్రం ఇప్పుడే చెప్పలేని పరిస్థితి.

# ఈ నెలలోనే హృతిక్, తారక్!



దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ ప్రస్తుతం వార్2 సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతోనే ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నాడు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం వల్ల ఈ సినిమాపై దేశ వ్యాప్తంగా అందరికీ భారీ అంచనాలున్నాయి.మంచి విజువల్ స్టోరీ టెల్లర్ గా పేరున్న అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ తో నెక్ట్స్ లెవెల్ డ్యాన్స్ నెంబర్ ను అయాన్ ముఖర్జీ ప్లాన్ చేశాడని సినిమా మొదలైనప్పటి నుంచే వార్తలు రాగా, ఇప్పుడు ఆ సాంగ్ షూటింగ్ కు టైమొచ్చినట్టు తెలుస్తోంది.ఈ హై ఎనర్జీ డ్యాన్స్ నెంబర్ ను ఫిబ్రవరి నెలాఖరులో షూట్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే సినిమాలోని యాక్షన్ సీన్స్ ఆల్మోస్ట్ పూర్తి చేసిన వార్2 టీమ్ ప్రస్తుతం షూటింగ్ కు బ్రేక్ ఇచ్చింది. ఈ నెలాఖరున నెక్ట్స్ షెడ్యూల్ ను మొదలుపెట్టి ఎన్టీఆర్, హృతిక్‌పై ఆ స్పెషల్ సాంగ్ ను షూట్ చేయనున్నట్టు తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ వైభవి మర్చెంట్ ఈ సాంగ్ ను కొరియోగ్రఫీ చేయనున్నారు.అటు హృతిక్ రోషన్, ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ మంచి డ్యాన్సర్లు కావడంతో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చే పాట ఎలా ఉంటుందా అని ఆడియన్స్ చాలా హై ఫీలవుతున్నారు. దానికి తోడు ఎన్టీఆర్ తో డ్యాన్స్ చేయడం కోసం చాలా కష్టపడుతున్నా అని స్వయంగా హృతిక్ ఓ సందర్భంలో చెప్పడంతో అప్పటివరకు ఉన్న అంచనాలు ఆకాశాన్నంటాయి.ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగస్ట్ 15న వార్2 ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే వార్2 షూటింగ్ ను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఫ్రీ అవాలని చూస్తున్నాడు ఎన్టీఆర్. వార్2 తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ తో కలిసి డ్రాగన్(వర్కింగ్ టైటిట్) సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లనున్నాడు. ఫిబ్రవరిలోనే డ్రాగన్ షూటింగ్ కూడా మొదలయ్యే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

# కియారా టాలీవుడ్ లో సెట్ అవ్వాలంటే ఒక్కటే దారా!



రామ్ చరణ్- కియారా అద్వాణీ కాంబినేషన్ ఎందుకనో వర్కౌట్ అవ్వడం లేదు. తొలి ప్రయత్నం వినయ విధేయ రామలో ఇద్దరు జంటగా నటించారు. ఆ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఇటీవల రిలీజ్ అయిన పాన్ ఇండియా చిత్రం గేమ్ ఛేంజర్ లోనూ అదే జోడీ కనిపించింది. ఈ సినిమా కూడా డిజాస్టర్ గా నే నమోదైంది. శంకర్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా ఇది.అయినా ఆ ప్రభావం ఏ దశలోనూ కనిపించలేదు. దీంతో చరణ్ -కియారా జోడీ అంటే ఇప్పుడో బ్యాడ్ సెంటిమెంట్ గా మారిపోయింది. తదుపరి డైరెక్టర్లు ఎవరూ ఆ కాంబినేషన్ ని సెట్ చేసే ప్రయత్నాల చేయరని పరిశ్రమలో అప్పుడే గుస గుసలు మొదలయ్యాయి. మరి ఈ వరుస వైఫల్యాలు కియారా టాలీవుడ్ కెరీర్ పై ఎలాంటి ప్రభావాన్ని చూపించ బోతున్నాయి? అంటే కచ్చితంగా చెప్పలేని పరిస్థితి.మహేష్ -కియారా కాంబినేషన్ లో రిలీజ్ అయిన భరత్ అనే నేను మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. కమర్శియల్ గా ఆ సినిమా పెద్ద సక్సెస్ సాధించింది. కానీ మళ్లీ మహేష్ తో కియారాని సెట్ చేసే ప్రయత్నాన్ని ఏ దర్శకుడు చేయలేదు. తెలుగులో ఇప్పటివరకూ కియారా ఈ మూడు సినిమాల్లోనే నటించింది. ప్రస్తుతానికి కొత్తగా తెలుగు సినిమాలు వేటికి సైన్ చేయలేదు. చేతిలో మాత్రం ఒక కన్నడ చిత్రం... ఓ బాలీవుడ్ చిత్రం ఉన్నాయి. కన్నడలో యశ్ కి జోడీగా టాక్సిక్ లో నటిస్తోంది.హిందీలో వార్ 2 లో నటిస్తోంది. ఇందులో అమ్మడు ఎన్టీఆర్ కి జోడీగా నటిస్తుందా? హృతిక్ రోషన్ కి పెయిరా? అన్నది తెలియదు గానీ ఈ రెండు సినిమాలతో అమ్మడు బౌన్స్ బ్యాక్ అవ్వాలి. టాక్సిక్ విజయం సాధించిన సక్సెస్ క్రెడిట్ ఆమెకు ఎంతవరకూ దక్కుతుంది? అన్నది సస్పెన్స్. అలాగే వార్ 2లో హృతిక్ కంటే తారక్ కి జోడీగా నటిస్తే? టాలీవుడ్ లో కలిసొస్తుంది. యంగ్ టైగర్ టాలీవుడ్ క్రేజ్ నేపథ్యంలో? ఆ సినిమాపై ఇక్కడ మంచి బజ్ ఉంది. సక్సెస్ అయితే కియారాకి ఇక్కడ ప్లస్ అవుతుంది. కొత్త అవకాశాలకు లైన్ క్లియర్ అవుతుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM